క్లుప్తంగా

వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు



నెల్లూరు(బృందావనం): అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలాజీనగర్‌లోని గీతామయి వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వాణి మాట్లాడారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యామిని ఆదేశాల మేరకు సదస్సును నిర్వహించామని వివరించారు. వృద్ధాప్యంలో ఉన్న వారి రక్షణ కోసం సీనియర్ సిటిజన్స్ పోషణ సంక్షేమ చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చారని, వృద్ధులకు ఎలాంటి న్యాయ సాయం కావాలన్నా జిల్లా న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమ నిర్వాహకుడు పాండు పాల్గొన్నారు.

వెండి పీఠం, కవచాలకు పూజలు



నెల్లూరు(బృందావనం): బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో కొలువైన సీతారాములు, పరివార దేవతలకు భక్తులు కానుకలుగా సమర్పించిన వెండి పీఠం, కవచాలకు విశేష పూజలను ఆదివారం నిర్వహించారు. అనంతరం స్వామివార్లు, పరివారదేవతలకు సమర్పించారు. మందిర కమిటీ గౌరవాధ్యక్షుడు తాతా కిషోర్‌కుమార్, అధ్యక్ష, కార్యదర్శులు అమర్తలూరు వెంకటేశ్వర్లుగుప్తా, సోమిశెట్టి వెంకటరత్నం, కోశాధికారి తన్నీరు మస్తాన్‌రావు, అమరా మోహన్‌రావు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

సమ్మె జయప్రదానికి పిలుపు



మాట్లాడుతున్న నేతలు

నెల్లూరు(సెంట్రల్): సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 8, జనవరి 19, 20వ తేదీల్లో దేశవ్యాప్తంగా నిర్వహించనున్న బ్యాంక్ ఉద్యోగుల సమ్మెను జయప్రదం చేయాలని యూనియన్ బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్ పిలుపునిచ్చారు. నగరంలోని అనురాగ్ హోటల్లో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్లర్క్, సబ్ స్టాఫ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. అధికారులు శ్రీనివాసరావు, లక్ష్మీపతిరావు, శ్రీనివాస్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

గోపీనాథ్‌శర్మకు జ్యోతిష్య ప్రముఖ్ పురస్కారం



నెల్లూరు(బృందావనం): నెల్లూరుకు చెందిన జ్యోతిష్యుడు వేమూరు గోపీనాథ్‌శర్మ జ్యోతిష్య ప్రముఖ్ పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోని మేడిపల్లి ఎం కన్వెన్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన బ్రాహ్మణ సంక్షేమ వేదిక తృతీయ వార్షికోత్సవం సందర్భంగా తనను సత్కరించి అవార్డును అందజేశారని ఆయన చెప్పారు.

విద్యుత్ ఉద్యోగులుగా గుర్తించాలి



మాట్లాడుతున్న సూరిబాబు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న జేఎల్ఎం గ్రేడ్ – 2 ఎనర్జీ అసిస్టెంట్లను విద్యుత్ ఉద్యోగులుగా గుర్తించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దుగ్గిరాల సూరిబాబు కోరారు. నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన యూనియన్ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, యూఈఈయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్‌రావు, జాకీర్‌హుస్సేన్, ఉపాధ్యక్షుడు హజరత్ తదితరులు పాల్గొన్నారు.

నిరంతరం ప్రజల మధ్యే ఉండాలి

- ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు(బుచ్చిరెడ్డిపాలెం): రానున్న రోజుల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజల మధ్యే ఉంటూ పార్టీ రూపొందించిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కోరారు. మా నమ్మకం నువ్వే జగన్.. ఎందుకు ఆంధ్రాకు జగన్ కావాలి అనే కార్యక్రమంపై మండలంలోని పార్టీ కార్యాలయంలో నేతలకు ఆదివారం దిశానిర్దేశం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. పార్టీ మండలాధ్యక్షుల ఆధ్వర్యంలో ముఖ్య నేతలతో సమావేశాలను అక్టోబర్ 10 నుంచి నిర్వహించాలని సూచించారు. నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాన్ని 11న ప్రారంభించాలన్నారు. ఇప్పటి వరకు మనం అందజేసిన పథకాల బోర్డులను గ్రామాల్లో అదే రోజున ఆవిష్కరించాలని కోరారు. ఎందుకు రాష్ట్రానికి జగన్ కావాలనే కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం చేయాలన్నారు.

ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు

అనకాపల్లి ఎంపీ వెంకటసత్యవతి మంజూరు చేసిన రూ.10 లక్షల నిధులతో 20వ వార్డు రామచంద్రాపురంలో సీసీ రోడ్డు.. అమలాపురం ఎంపీ చింతా అనూరాధ కేటాయించిన రూ.10 లక్షలతో నాగాయగుంట పంచాయతీ పరిధిలోని కట్టుబడిపాళెంలో సీసీ రోడ్డును నిర్మించనున్నామని వెల్లడించారు. రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి నిధులు రూ.7.5 లక్షలతో ఇస్కపాళెం పంచాయతీ పరిధిలోని వడ్డిపాళెంలో ఆర్వో ప్లాంట్‌ను నిర్మించనున్నామని తెలిపారు.

సీఎం సహాయనిధి నుంచి రూ.ఐదు లక్షలు

సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.5.5 లక్షలను నాగమాంబాపురానికి చెందిన చిట్టిబోయిన మాధవికి ఎమ్మెల్యే అందజేశారు. నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రామచంద్రాపురానికి చెందిన యాకసిరి వెంకటరమణమ్మ, ఆడిపూడి రమణయ్య, నిమ్మల శేషయ్య, యాకసిరి రమణయ్య, వవ్వేరుకు చెందిన బట్టేపాటి లక్ష్మికి రూ.20 వేల చొప్పున, పోలేరమ్మ దేవస్థానానికి రూ.50 వేలు, బెల్లంకొండ తిరుమల అనితకు రూ.10 వేలను ఇచ్చారు.

సాత్వికకు ఘన సత్కారం



ముత్తుకూరు: సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న కారణంగా తనకు జాతీయ స్థాయిలో ఉత్తమ వలంటీర్‌గా గుర్తింపు లభించి.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఢిల్లీలో అవార్డును అందుకున్నానని పెళ్లకూరు సాత్విక పేర్కొన్నారు. స్వగ్రామమైన జంగాలకండ్రిగకు తల్లిదండ్రులు పెళ్లకూరు వెంకటశేషయ్య, మాధవితో కలిసి ఆదివారం వచ్చిన సాత్వికను స్థానికులు, గ్రామపెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వీఎస్‌యూ ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ద్వారా తనకు ఈ గుర్తింపు లభించిందన్నారు. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. వర్సిటీ వీసీ సుందరవల్లి తదితరులకు కృతజ్ఞతలను తెలియజేశారు.

మర్యాదపూర్వకంగా..



కోవూరు: ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో కోవూరు విద్యుత్ ఈఈ విజయ్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు.

ఆరోగ్య పథకాలపై సర్వే



ముత్తుకూరు: వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాల అమలుపై నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే బృందం పలు ప్రాంతాల్లో సర్వేను ఆదివారం నిర్వహించింది. కోనేటిమిట్ట, రాజీవ్‌గాంధీ కాలనీల్లో సర్వేను బృంద సభ్యులు రాజయ్య, సుధాకర్‌రావు, సుభాషిణి తదితరులు జరిపారు. ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాలు, ఆర్థిక ప్రయోజనాలు, ఆరోగ్య సేవలపై స్థానికుల నుంచి వివరాలను సేకరించారు. బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు వేస్తున్న టీకాలు, అందిస్తున్న వైద్యసేవలపై ఆరా తీశారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ అమలుపై చర్చించారు. వైద్య సిబ్బంది బాలకృష్ణ, రమాదేవి, ఆశ వలంటీర్లు మస్తానమ్మ, కృష్ణమ్మ పాల్గొన్నారు.

పాలిచెర్లపాడులో మంత్రి కాకాణి పర్యటన నేడు

వెంకటాచలం: మండలంలోని పాలిచెర్లపాడులో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి సోమవారం పర్యటించనున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామానికి ఉదయం 10.30కు చేరుకొని నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, సీసీ రోడ్లు, సైడ్ కాలువ, వైఎస్సార్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించనున్నారని చెప్పారు.

సత్యాగ్రహ ఆశ్రమంలో గాంధీ జయంతి నేడు

ఇందుకూరుపేట: పల్లిపాడులోని పినాకినీ సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించనున్నామని ఆశ్రమ కన్వీనర్ గణేశం కల్పనమ్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు హాజరుకానున్నారని చెప్పారు.

బాదంపప్పుపై వినూత్నంగా నివాళి



ముత్తుకూరు: మండలంలోని నారికేళపల్లి పంచాయతీలో గల సుబ్బారెడ్డిపాళెం యూపీ స్కూల్ తెలుగు పండిట్ సోమా పద్మారత్నం బాదంపప్పుపై మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రాలను రూపొందించారు. బాపూజీ, శాస్త్రి జయంతిని పురస్కరించుకొని వినూత్నంగా నివాళులర్పించారు.

గ్రామసభలు రేపు

ఇందుకూరుపేట: అభ్యంతరం లేని ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ దరఖాస్తు పట్టా పొందని వారికి మంజూరు చేసే అంశమై మండలంలో గ్రామసభలను మంగళవారం నిర్వహించనున్నామని తహసీల్దార్ సుబ్బయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, డీటీ (రీ సర్వే) మూడు బృందాలుగా రెవెన్యూ అధికారులతో గ్రామసభలను వేర్వేరుగా నిర్వహించనున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమి సాగుదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీనియర్ సిటిజన్లకు సత్కారం



కోవూరులో..



ఇందుకూరుపేట: మైపాడులో..

కోవూరు: ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు సీనియర్ సిటిజన్లను తహసీల్దార్ పద్మజ ఆధ్వర్యంలో ఆదివారం సత్కరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

ఇందుకూరుపేట: ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మైపాడులోని ప్రాథమిక పాఠశాలలో సీనియర్ ఓటర్లను జేసీ కూర్మనాథ్ సత్కరించారు. జెడ్పీ సీఈఓ చిరంజీవి, తహసీల్దార్ సుబ్బయ్య, ఆర్ఐ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత

నెల్లూరు(వీఆర్సీసెంటర్): కిసాన్‌నగర్, బీవీనగర్, హరనాథపురం ప్రాంతాల్లో నివసిస్తున్న వృద్ధ కుటుంబాలకు రూ.ఆరు వేలతో పాటు నిత్యావసర సరుకులను అమ్మా యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అందజేశారు. నిర్వాహకుడు రమేష్, సభ్యులు కార్తికేయ, శశికిరణ్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

స్కే జట్టుకు శిక్షణ ప్రారంభం



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): జాతీయ స్థాయి స్కే మార్షల్ ఆర్ట్స్ చాంపియన్‌షిప్‌లో పాల్గొననున్న రాష్ట్ర జట్టుకు శిక్షణ శిబిరాన్ని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్ఏ చీఫ్ కోచ్ యతిరాజ్ మాట్లాడారు. గోవాలో నవంబర్ ఆరు నుంచి జాతీయ పోటీలను నిర్వహించనున్నారని, 16 మంది క్రీడాకారులు ఇక్కడ శిక్షణ పొందుతున్నారని పేర్కొన్నారు. స్కే మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ ఇస్మాయిల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం, కోచ్‌లు ఖాదర్‌బాషా, షాకీర్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంయూ సమావేశం

నెల్లూరు సిటీ: మద్రాస్ బస్టాండ్ సమీపంలోని శ్రీహర్ష కళాశాలలో ఏపీపీటీడీ ఎన్‌ఎంయూ కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడారు. తమ కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గుర్తింపునిచ్చిందని చెప్పారు. జిల్లా గౌరవాధ్యక్షుడు పట్టాభిరామిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, ట్రెజరర్ మోహన్, రాజేష్, పీఎస్ రెడ్డి, యల్లయ్య, రమణరాజు పాల్గొన్నారు.

క్రైమ్ కార్నర్

వ్యక్తిపై దాడి

నెల్లూరు(క్రైమ్): ఆర్థిక లావాదేవీల విషయంలో వ్యక్తిపై కొందరు దాడి చేసి గాయపర్చిన ఘటన నగరంలోని కోటమిట్ట షాదీమంజిల్ వద్ద ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. కోటమిట్టలోని మెక్లిన్స్ రోడ్డులో గల మీరామొహిద్దీన్ దర్గా సమీపంలో నివాసం ఉంటున్న ఇంతియాజ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారు. ఆభరణాలు చేసివ్వాలంటూ 100 గ్రాముల బంగారును అదే ప్రాంతానికి చెందిన ఇలియాజ్‌కు ఇంతియాజ్ తల్లి కొంతకాలం క్రితం ఇచ్చారు. నెలలు గడుస్తున్నా ఆయన ఇవ్వకపోవడంతో ఇటీవల బాధితులు నిలదీశారు. 20 రోజుల గడువిస్తే నగదును చెల్లిస్తామని ఇలియాజ్ బావమరిది ఖలీల్ చెప్పడంతో బాధితులకు వెళ్లిపోయారు. గడువు పూర్తయినా నగదును ఇవ్వలేదు. ఈ క్రమంలో అదే ప్రాంతానికి చెందిన జఫ్రూ అలియాస్ చిచా బాధితుల వద్దకొచ్చి.. ఖలీల్ ఇంటి డాక్యుమెంట్లను పెట్టి బంగారు తాలూకు రూ.నాలుగు లక్షలను ఇచ్చి వాటిని తీసుకెళ్తానని చెప్పారు. తాజాగా ఇంతియాజ్‌కు షాదీమంజిల్ వద్ద జఫ్రూ తారసపడటంతో నగదు విషయాన్ని అడిగారు. దీంతో ఆగ్రహానికి గురై జఫ్రూ అతనిపై దాడిచేసి గాయపర్చారు. అనంతరం ఇంతియాజ్ ఇంటికెళ్లగా, అక్కడికి తన అనుచరులతో వెళ్లి నానా గొడవ చేశారు. దీంతో బాధితుడు డయల్ 112కు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలానికి చిన్నబజార్ పోలీసులు చేరుకునేలోపు జఫ్రూ తన అనుచరులతో కలిసి పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై సుధీర్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యానికి డబ్బులివ్వలేదనే ఆగ్రహంతో..

నెల్లూరు(క్రైమ్): మద్యానికి డబ్బులివ్వలేదనే కోపంతో కత్తితో అన్నపై తమ్ముడు దాడి చేసిన ఘటన కోటమిట్టలో చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. ఖుద్దూస్‌నగర్‌లో నివాసం ఉంటున్న అస్లామ్ జెండావీధిలోని అన్వర్ మటన్ షాపులో పనిచేస్తున్నారు. ఆయన తమ్ముడు సమీర్ మద్యానికి బానిసయ్యారు. మద్యానికి డబ్బులివ్వాలని అస్లామ్‌ను సమీర్ శనివారం కోరగా, లేదని ఆయన చెప్పారు. దీంతో ఆగ్రహానికి గురైన సమీర్ కూరగాయలు తరిగే కత్తితో అన్నపై దాడి చేసేందుకు యత్నించారు. ఇంటి నుంచి పరుగులు తీసిన అస్లామ్‌ను సమీర్ వెంబడించాడు. షాదీమంజిల్ ఆటోస్టాండ్ వద్ద కత్తితో దాడి చేశారు. గాయపడిన అస్లామ్ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు చిన్నబజార్ ఎస్సై సుధీర్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన బొజ్జ గణపయ్యల నిమజ్జనం



వినాయకుడి గ్రామోత్సవం



అంబేడ్కర్‌నగర్‌లో..

మనుబోలు: వినాయక చవితి సందర్భంగా మండల కేంద్రంలోని వివిధ కూడళ్లలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్య విగ్రహాలకు గ్రామోత్సవాలను శనివారం రాత్రి నిర్వహించారు. వినాయక ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడి విగ్రహం వద్ద ఉంచిన లడ్డూను వేలంలో రూ.51 వేలకు నల్లబోయిన శ్రీనివాసులు.. వినాయకుడి మెడలో అలంకరించిన నగదు మాలను రూ.20 వేలకు దుగ్గన సురేంద్ర దక్కించుకున్నారు, అంబేడ్కర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద లడ్డూను వేలం వేయగా.. రూ.31 వేలకు విడవలూరు అశోక్, నగదు మాలను రూ.32 వేలకు దూడల నరసమ్మ దక్కించుకున్నారు. పూజల అనంతరం బొజ్జ గణపయ్య విగ్రహాలను ట్రాక్టర్లపై ఉంచి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. విగ్రహాలను గ్రామ సమీపంలోని కమాల్ వంతెన వద్ద కండలేరులో నిమజ్జనం చేశారు. దీంతో మండలంలో వినాయక నిమజ్జనాలు ముగిశాయి.

పరిశుభ్ర గ్రామాలే లక్ష్యం



పొదలకూరు: మొక్కలు నాటుతున్న విద్యార్థినులు



పొదలకూరు: చెత్త తొలగింపు

మనుబోలు: పరిశుభ్రమైన గ్రామాలే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ వెంకటరమణ పేర్కొన్నారు. స్వచ్ఛత – హీ – సేవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు ఏక్ తారీఖ్ ఏక్ గంటలో భాగంగా మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద చీపురు చేతబట్టి పంచాయతీ సిబ్బందితో కలిసి రోడ్లను ఆదివారం శుభ్రపర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యవంతమైన సమాజానికి దోహదపడుతుందని చెప్పారు. కార్యదర్శి చెంచుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పొదలకూరు: పట్టణంలో విద్యార్థులు, పంచాయతీ పాలకులు శ్రమదానం చేశారు. పట్టణంలోని విజేత స్కూల్ విద్యార్థులు పిచ్చి మొక్కలను తొలగించి పచ్చదనం కోసం మొక్కలు నాటారు. ప్రధానోపాధ్యాయురాలు స్వప్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– యాదవవీధిలో చెత్తా చెదారాన్ని పంచాయతీ సర్పంచ్ మల్లిక చిట్టెమ్మ, ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి, వార్డు సభ్యుడు జయమూర్తిరెడ్డి తొలగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

కొడవలూరు: మండలంలోని రామన్నపాళెంలో శ్రమదానం చేసి చెత్తాచెదారాలను తొలగించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సురేష్‌కుమార్ మాట్లాడారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే ఉద్దేశంతో శ్రమదానానికి ముందుకు రావడాన్ని అభినందించారు. అనంతరం స్వచ్ఛత – హీ – సేవపై అవగాహన ర్యాలీని నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కాకి శ్రీనివాసులు, సాయిమోహన్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ హరి తదితరులు పాల్గొన్నారు.

కోవూరు: గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు సమష్టి కృషి అవసరమని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యుడు నిరంజన్‌బాబు రెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని తాలూకాఫీస్ ప్రాంగణంలో స్వచ్ఛత – హీ – సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీడీఓ శ్రీహరి, మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, గ్రామ సర్పంచ్ విజయ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, నేతలు శివకుమార్ రెడ్డి, శివకోటారెడ్డి, వెలుగు ఏపీఎం వెంకటస్వామి, సీసీలు రాము, వసంత తదితరులు పాల్గొన్నారు.



కోవూరులో..



కొడవలూరు: రామన్నపాలెంలో..

వసతిగృహ విద్యార్థులతో సమావేశం



మాట్లాడుతున్న పార్వతి

కోవూరు: వసతి గృహాల్లోని విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఎంపీపీ పార్వతి పేర్కొన్నారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ వసతి గృహ సముదాయంలో విద్యార్థులతో ప్రత్యేక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఏఎస్‌డబ్ల్యూ తిరుపతయ్య, సంక్షేమాధికారులు వెంకట్రావు, నాగరాజు, మేరీ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీలో సముచిత స్థానం



పార్టీలో చేరిన వారితో ఆదాల ప్రభాకర్‌రెడ్డి



ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీలు ఆదాల, వేమిరెడ్డి

- ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తామని ఎంపీ, పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. 24వ డివిజన్ కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీకి సంబంధించిన రజక సామాజికవర్గానికి చెందిన 50 కుటుంబాలు టీడీపీ నేత శ్రీకొలను సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. నగరంలోని తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో వీరికి పార్టీ కండువాలను కప్పి ఎంపీ సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు శివసునీల్‌రెడ్డి, రాఘవేంద్ర సహకారంతో వీరు పార్టీలో చేరారు. విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నియోజకవర్గంలోని 41వ డివిజన్లో గల ఇరుగాళమ్మ సంఘంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనను ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆదాల ప్రభాకర్‌రెడ్డి చేపట్టారు. అనంతరం వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. మేయర్ స్రవంతి, విజయ డెయిరీ చైర్మన్ రంగారెడ్డి, కార్పొరేటర్ విజయలక్ష్మి, నేత బొబ్బి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక



నెల్లూరు(వీఆర్సీసెంటర్): బాలాజీనగర్‌లోని గౌడ హాస్టల్ సెంటర్ వద్ద డీవైఎఫ్ఐ నూతన కమిటీని స్థానిక యువకులతో ఆదివారం ఎన్నుకున్నారు. స్థానిక కార్యదర్శిగా శేఖర్, అధ్యక్షుడిగా జీవ, సభ్యులుగా నాగేంద్ర, హరీష్, మహేష్ తదితరులు ఎన్నికయ్యారు. డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి నరసింహ తదితరులు పాల్గొన్నారు.